


# కరపత్రం

SINCE 2014

సోమవారం డిసెంబర్ 1 2025 | సంపుటి : 2 | సంచిక : 57 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



## మన్ కీ బాత్ లో ప్రధాని మోదీ కరీంనగర్ కళాకృతుల ప్రస్తావన

- మన్ కీ బాత్‌లో మోదీ కరీంనగర్ కళాకృతుల ప్రస్తావన.
- సిల్వర్ బుద్ధుడు జపాన్ ప్రధానికి, సిల్వర్ మిర్రర్ ఇటలీ ప్రధానికి బహుమతి.
- కరీంనగర్ ఆర్ట్స్‌కు ప్రపంచ గుర్తింపు ఉందని ప్రధాని వ్యాఖ్య.
- గత ఎపిసోడ్‌లో కొమురం భీమ్ త్యాగాన్ని స్మరించిన మోదీ.

2లో..



## ఐబొమ్మలో నేను కూడా ఫ్రీగా సినిమాలు చూశా..

### ఆరేడు వందలు పెట్టి ఎలా చూసేది అని.. : సీపీఐ నారాయణ

ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్ ప్రకంపనలు రేపిన సంగతి తెలిసిందే. ఐబొమ్మ రవి అరెస్ట్ పట్ల త,ఇవుడ్ ఇండస్ట్రీ హర్షం వ్యక్తం చేస్తోంటే.. కొంతమంది సామాన్యులు ఇమ్మడి రవి అరెస్ట్ ను వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలో సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు.

మిగతాద్ది 2 లో

### గత అనుభవాల పాఠాలతో

# భవిష్యత్తు ప్రణాళికలు

### విజన్ డాక్యుమెంట్-2047ను రాష్ట్రానికి అంకితం.

- ⊙ పారదర్శక పాలసీలతో అభివృద్ధి లక్ష్యం.
- ⊙ హైదరాబాద్‌ను నెట్ జీరో, కాలుష్య రహిత నగరంగా చేసే ప్రయత్నం.
- ⊙ కొత్త CURE, PURE, RARE పాలసీల ప్రవేశం.
- ⊙ 2034కు -1 ట్రిలియన్, 2047కు -3 ట్రిలియన్ ఆర్థిక లక్ష్యం.
- ⊙ తెలంగాణ జీడీపీ వాటా 5% నుంచి 10%కు పెంపు.
- ⊙ గ్రీన్‌ఫీల్డ్ హైవేలూ, బుల్లెట్ రైళ్లకు కేంద్రంతో చర్చలు.
- ⊙ వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి, రామగుండయినాలుగు కొత్త ఎయిర్‌పోర్టులు.

**హైదరాబాద్:**
గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో సీఎం, మంత్రులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. అద్భుత పాలసీని జాతికి అంకితం చేస్తున్నట్టు చెప్పారు. బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకునేందుకు విజన్ డాక్యుమెంట్ తయారు చేసినట్టు పేర్కొన్నారు."విజన్ డాక్యుమెంట్ 2047లో విజన్, స్ట్రాటజీ.. రెండు ప్రధాన అంశాలు.




ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి పారదర్శక పాలసీలు ఉండాలి. పాలసీలకు పెరాలసిస్ వస్తే పెట్టుబడులకు రక్షణ లేకుండా పోతుంది.

మిగతాది 2లో

## డిసెంబర్ 13న ఉప్పల్ స్టేడియంలో మెస్సీ ఫుట్‌బాల్ ఆడతారు

- » రెండేళ్ల కాంగ్రెస్ పాలన ఉత్సవాలు: భట్టి.
- » డిసెం 1-6: జిల్లావారీ వేడుకలు.
- » డిసెం 7: ఓయూ అభివృద్ధి పనుల శంకుస్థాపన.
- » డిసెం 8-9: గ్లోబల్ సమ్మిట్, విజన్ డాక్యుమెంట్ విడుదల.
- » డిసెం 10-12: ప్రజలకు స్టాళ్ల సందర్శన.



**హైదరాబాద్:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తి కావస్తున్న సందర్భంగా ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ స్టార్ ఆటగాడు లియోనల్ మెస్సీ పర్యటిస్తాడని వెల్లడించారు. డిసెంబర్ 1 నుంచి ఉమ్మడి జిల్లాల్లో సంబరాలు నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1న మక్తల్, 2న కొత్తగూడెం, 3న హుస్నాబాద్, 4న ఆదిలాబాద్, 5న నర్సంపేట, 6న దేవరకొండలో ఉత్సవాలు జరపనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 7న ఉస్మానియా వర్సిటీలో అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపన చేస్తారని భట్టి వెల్లడించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో గ్లోబల్ సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు.
"రెండేళ్ల పాలనలో ఏం చేశామో డిసెంబర్ 8న సదస్సులో చెబుతాం. భవిష్యత్తులో ఏం చేయబోతున్నామో 9న వివరిస్తాం. ఆ రోజే విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తాం. తెలంగాణ విజన్‌ను గ్లోబల్ సమ్మిట్‌లో ఆవిష్కరిస్తాం. గ్లోబల్ సమ్మిట్‌లో స్టాళ్లను ప్రజలు సందర్శించేలా చర్యలు తీసుకున్నాం. డిసెంబర్ 10, 11, 12 తేదీల్లో ప్రజలకు అనుమతి ఇస్తాం. డిసెంబర్ 13న ఉప్పల్ స్టేడియంలో మెస్సీ ఫుట్‌బాల్ ఆడతారు. తెలంగాణ విజన్‌ను ఉప్పల్ స్టేడియంలో ఆవిష్కరిస్తాం. జిల్లాల్లో జరిగే ఉత్సవాల్లో మంత్రులు పాల్గొంటారు" అని భట్టి విక్రమార్క వెల్లడించారు.



## దంతేవాడ జిల్లాలో లొంగిపోయిన 37 మంది మావోయిస్టులు

**చర్ల:**
ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లాలో ఆదివారం 37 మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వచ్చారు. జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ ఎదుట వీరంతా సరెండర్ అయ్యారు.లొంగిపోయిన మావోయిస్టుల్లో 12 మంది మహిళలు ఉన్నారు. వీరిపై రూ.67 లక్షల మేర రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పాలసీ ప్రకారం తక్షణ సాయం కింద రూ.50 వేలు చొప్పున నగదు సాయం అందించనున్నారు.

2లో..



## తెలంగాణలో 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**హైదరాబాద్:**
తెలంగాణలో 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

2లో..

## హుస్నాబాద్‌ను ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతాం



**హుస్నాబాద్:**
హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా, ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. డిసెంబర్ 3న హుస్నాబాద్‌లో జరిగే బహిరంగ సభకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభా స్థలిని పరిశీలించిన మంత్రి పొన్నం.. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు."సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా.. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు బస్సులు ఇస్తాం. విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నాం. హైదరాబాద్ నుంచి హుస్నాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారంభిస్తాం. హుస్నాబాద్‌లో రింగురోడ్డు, కబడ్డీ అకాడమీ, తాగునీటి సౌకర్యం, స్టేడియం అభివృద్ధి, డిగ్రీ కాలేజీ సమీపంలోని స్థలంలో పార్క్, మార్కెట్‌యార్డ్, కాటన్ మార్కెట్ అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా సీఎంను కోరనున్నాం. ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలి"అని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

### ప్రభుత్వ సొమ్ముతో

## ప్రచారమా.?

### » సీఎం రేవంత్ పర్యటనను నిలిపివేయాలి



- » పంచాయతీ ఎన్నికల సమయంలో సీఎం జిల్లాల పర్యటనపై అభ్యంతరం.
- » ఎన్నికల నిబంధనల ఉల్లంఘనగా అభివర్ణిస్తూ ఈసీ జోక్యం డిమాండ్.
- » త్వరలోనే ఈసీకి కవిత ఫిర్యాదు.

2లో


**హైదరాబాద్:**
పంచాయతీ ఎన్నికల వేళ సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటనకు సిద్ధమవ్వడంపై జాగృతి అధ్యక్షురాలు కవిత అభ్యంతరం తెలిపారు.




## నెక్లెస్ రోడ్‌లో 'సంవిధాన్ శక్తి' పేరిట రన్

**హైదరాబాద్:**
నగరంలోని నెక్లెస్ రోడ్‌లో 'సంవిధాన్ శక్తి' పేరిట రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక పాల్గొన్నారు. ఏక్ నయా దిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3K, 5K రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ నగేశ్ భీమపాక మాట్లాడారు. "మీ పేరు ఒకసారి ఎఫ్ఐఆర్‌లో నమోదైతే మీ బంగారు భవిష్యత్ నాశనం అవుతుంది. భవిష్యత్ బంగారుమయం చేసుకోవాలంటే చెడు వ్యసనాలకు దూరం ఉండాలి. డ్రగ్స్ పెడ్లర్‌గా యువతను మార్చడమే లక్ష్యంగా కొన్ని ముఠాలు ఉంటాయి. యువత వాటి బారిన పడొద్దు. మెడిటేషన్ చేస్తే అన్ని డ్రగ్స్‌ను మించిన కిక్ ఉంటుంది. చిన్నపిల్లలకు కూడా డ్రగ్స్ అలవాటు చేస్తున్న వారిని చూస్తే ఆందోళన కలుగుతోంది. పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి" అని అన్నారు.

2లో..



## హైదరాబాద్ నగరంలో చోరీ.. రూ.40 లక్షలు దోచుకెళ్లిన దుండగులు

**హైదరాబాద్:**



మిగతాది 2లో


## 'సర్' గడువు ఏడు రోజులు పొడిగించిన ఈసీ

ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) గడువును 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మరో ఏడు రోజులు పొడిగిస్తూ ఈసీ నిర్ణయం తీసుకొంది.

## ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసుకొన్న భారతీయ ఎయిర్‌లైన్స్ సంస్థలు: డీజీసీఏ

భారత్ ఎయిర్‌లైన్స్ వాడే ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ సమస్యను పరిష్కరించినట్లు డీజీసీఏ ఆదివారం వెల్లడించింది. మొత్తం 323 విమానాల్లో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసినట్లు పేర్కొంది. భారత్ ఎయిర్ బస్‌కు చెందిన ఏ320 రకం 338 విమానాలను వినియోగిస్తోంది.





02

## హైదరాబాద్ రాయదుర్గంలో అపార్ట్‌మెంటులో అగ్నిప్రమాదం.. దీపం సోఫా మీద పడి..

# తెలంగాణలో 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి
ఈ పోస్టుల కోసం డిసెంబర్ 8 నుంచి 29వ తేదీ వరకు తెలంగాణ హైకోరు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించనుంది. అర్హులైన అభ్యర్థులు డిసెంబర్ 29న రాత్రి 11.59గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. నియామక పరీక్ష తేదీలు, సమయం, హాల్‌టికెట్ల డౌన్‌లోడ్, కంప్యూటర్ ఆధారిత పరీక్ష కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని త్వరలోనే హైకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అందువల్ల అభ్యర్థులు ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌ను చెక్ చేసుకోవాలని సూచించారు.

# హైదరాబాద్ నగరంలో చోరీ..

మొదటి పేజీ తరువాయి
నగరంలోని భవానీ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోరీ జరిగింది. సుల్తాన్ అనే వ్యక్తి ఇంటిలో చొరబడిన దుండగులు రూ.40 లక్షల నగదు దోచుకెళ్లారు. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇద్దరు వ్యక్తులు కత్తితో బెదిరించి దోపిడీ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇవాళ తెల్లవారుజామున చోరీ జరిగినట్లు తెలిపాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

# మన్ కీ బాత్ లో ప్రధాని మోదీ కరీంనగర్ కళాకృతుల ప్రస్తావన

మొదటి పేజీ తరువాయి
మన్ కీ బాత్.. ప్రధాని మోదీ ప్రజలతో మమేకమయ్యే రేడియో ప్రోగ్రాం.. దేశంలో అత్యంత ప్రజాదారణ పొందిన వేదిక కూడా. ఈ ప్రోగ్రాంలో ప్రధాని మోదీ ప్రజలతో దేశాభివృద్ధి, సామాజిక విలువలు, జాతీయ చైతన్యం వంటి అంశాలపై ప్రజలతో తన ఆలోచనలను పంచుకుంటున్నారు. 2014లో ప్రారంభమైన ఈ కార్యక్రమం.. ప్రతి నెలా చివరి ఆదివారం ప్రసారం అవుతూ.. కోట్లాది మంది భారతీయుల హృదయాలను గెలుచుకుంది.
ఎప్పటిలాగే ప్రధాని మోదీ తన 128వ మన్ కీ బాత్ ప్రోగ్రాం ను ఆదివారం (నవంబర్30) న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని కరీంనగర్ ప్రస్తావన తెచ్చారు ప్రధాని మోదీ. కరీంనగర్ లో తయారైన సాంప్రదాయ కళాకృతులు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయన్నారు. కరీంనగర్ కళాకృతులన వివిధ దేశాల ప్రధాన మంత్రులకు బహుకరించానని మోదీ తెలిపారు. కరీంనగర్ లో ప్రసిద్ధి చెందిన సాంప్రదాయ సిల్వర్ తో తయారైన బుద్ధుడు ప్రతిమను జపాన్ ప్రధానికి, సంప్రదాయ పూల ఆకృతితో ఉన్న సిల్వర్ మిర్రర్ ను ఇటలీ ప్రధానికి బహుకరించానని ప్రధాని మోదీ చెప్పారు.
గత ఎపిసోడ్ (అక్టోబర్ 22 న) లో ప్రధాని మోదీ భారత గిరిజన నాయకుల స్ఫూర్తిదాయక జీవితాలను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా తెలంగాణకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు కొమురం భీమ్ గురించి ప్రస్తావిస్తూ, ఆయన త్యాగం, ధైర్యం, నాయకత్వం గురించి సుదీర్ఘంగా మాట్లాడారు. కొమురం భీం గిరిజన సమాజంలో ఓ స్ఫూర్తిదాయక దీప్తి అన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన కొమరం భీమ్ ధైర్యం.. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఓ కీలక అధ్యాయమని మోదీ గుర్తు చేశారు.

# గత అనుభవాల పాఠాలతో భవిష్యత్తు ప్రణాళికలు

మొదటి పేజీ తరువాయి
ఐఎస్‌బీ, నీతి ఆయోగ్ సంస్థల సహకారంతోపాటు విజన్ డాక్యుమెంట్ తయారీలో లక్షలాది మందిని భాగస్వాములను చేస్తున్నాం. ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టాం. నెట్ జీరో సిటీ, కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను మార్చాలి. కోర్ అర్బన్ రీజియన్‌ను సర్వీస్ సెక్టార్‌గా మారుస్తున్నాం. తెలంగాణ అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తాం.
కొత్తగా క్యూర్, ప్యూర్, రేర్ పాలసీలు తీసుకువస్తున్నాం. ఆదాయం పెంచి.. పేదలకు పంచే విధానంతో బలమైన ఆర్థిక వ్యవస్థను తయారు చేస్తాం. 2034 నాటికి ఒక ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం. భారత ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ నుంచి 5శాతం అందిస్తున్నాం. దీన్ని 10 శాతానికి పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం. గ్రీన్ ఫీల్డ్ హైవేలు, బుల్లెట్ రైళ్ల కోసం కేంద్రాన్ని ఒప్పిస్తున్నాం. తెలంగాణకు మరో 4 విమానాశ్రయాలు తీసుకొస్తున్నాం. వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్‌పోర్టులు ఏర్పాటు కానున్నాయి. హైదరాబాద్–మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం కేంద్రంతో అంగీకారం కుదిరింది. హైవేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తాం" అని సీఎం తెలిపారు.

# హైదరాబాద్ రాయదుర్గంలో అపార్ట్ మెంటులో అగ్నిప్రమాదం.. దీపం సోఫా మీద పడి..

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్ రాయదుర్గంలోని ఓ అపార్ట్ మెంటులో అగ్నిప్రమాదం జరిగింది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏఐజీ హాస్పిటల్ దగ్గర ఉన్న మేఘ ఎడిఫైస్ అపార్ట్ మెంటులో అగ్ని ప్రమాదం జరిగింది. ఆదివారం ( నవంబర్ 30 ) జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి..రాయదుర్గంలో ఏఐజీ హాస్పిటల్ దగ్గర ఉన్న మేఘ ఎడిఫైస్ అపార్ట్ మెంటులో నాలుగో ఫ్లోర్ లోని 401 ఫ్లాట్ లో మంటలు చెలరేగాయి.పూజ దీపం సోఫా మీద పడటంతో అగ్నిప్రమాదం జరిగింది. దీపం పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.
ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెస్తున్నారు.ఈ ఘటనలో ప్రాణనష్టం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఐబొమ్మలో నేను కూడా ఫ్రీగా సినిమాలు చూశా..

మొదటి పేజీ తరువాయి
తాను కూడా ఐబొమ్మలో ఫ్రీగా సినిమాలు చూశానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు నారాయణ. ఆరేడు వందలు పెట్టి సినిమాలు ఎలా చూసేదని.. ఐబొమ్మలో ఫ్రీగా సినిమాలు చూశానని అన్నారు నారాయణ. అద్భుతమైన తెలివి తేటలు ఉన్న రవి అలా మారడానికి కారణం వ్యవస్థలేనని అన్నారు నారాయణ. వ్యవస్థలో లోపాలను సరిచేయకుండా ఉంటే ఇలాంటి రవిలే పుట్టుకొస్తారని అన్నారు నారాయణ. ఒక్క హిడ్మాను చంపితే వెయ్యి మంది హిడ్మాలు పుడతారని అన్నారు నారాయణ.అలాగే ఒక ఐబొమ్మ రవిని చంపితేనో, జైల్లో వేస్తేనో మరో 100 మంది రవిలు వస్తారని అన్నారు. ఐబొమ్మ రవిని ఉరి తీయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని.. సినిమా మాఫియాను ఉరి తీస్తేనే సమాజానికి ఉపయోగం ఉంటుందని అన్నారు నారాయణ. కోట్లు ఖర్చు పెట్టి టికెట్ ధరల కోసం అడుక్కుంటున్నారని అన్నారు నారాయణ. టికెట్ ధరలు పెంచుకోవడానికి అనుమతులిచ్చి సామాన్యులను దోచుకోవడానికి ప్రభుత్వం సహాయం చేస్తుందా అని ప్రశ్నించారు నారాయణ.

# ప్రభుత్వ సొమ్ముతో ప్రచారమా.?

మొదటి పేజీ తరువాయి
'ప్రభుత్వ సొమ్ముతో ప్రచారమా? ఎన్నికలు గ్రామాల్లో ఉంటే ముఖ్యమంత్రి జిల్లా కేంద్రాలకు వెళ్లి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారట. అక్కడికి ప్రజలందరినీ ప్రభుత్వం సొమ్ముతో తరలించి తమ సందేశం ఇస్తారట! ఇది ముమ్మాటికీ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడమే. ఈ విషయంలో ఈసీ జోక్యం చేసుకుని సీఎం పర్యటనను నిలిపివేయాలి' అని ట్వీట్ చేశారు. ఈ విషయంపై కాసేపట్లో ఆమె ఈసీకి ఫిర్యాదు చేయనున్నారు.

### డిసెంబర్ 1 నుంచి 6 వరకు పర్యటనలు

డిసెంబర్ 1న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీ పరిధి నుంచి సీఎం పర్యటన ప్రారంభం కానుంది. అక్కడ 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్'కు భూమి పూజ చేయనున్నారు. 2న కొత్తగూడెంలో పర్యటించి, అక్కడ 'డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ'ని ప్రారంభించ నున్నారు. విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్నామనే సంకేతాలిస్తూనే, గిరిజన జిల్లాలోని పట్టణ వాసుల సమస్యలపై సమీక్షించనున్నారు. 3న సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో సీఎం పర్యటన ఉంటుంది. కొత్త ఇంజనీరింగ్ కళాశాల భవనాలకు, హెచ్ఏఎం పద్ధ తిలో నిర్మించనున్న రోడ్లకు శంకుస్థాపనలు, పలు ప్రారంభోత్సవాలు చేస్తారు.
4న ఆదిలాబాద్ లో, 5న వరంగల్ జిల్లా నర్సంపేట టౌన్‌లో సీఎం పర్యటన ఉంటుంది. ఓరుగల్లు అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు, పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ, టెక్స్టైల్ పార్క్ అనుబంధ అంశాలపై స్పష్టత ఇవ్వనున్నారు. చివరిగా డిసెంబర్ 6న నల్గొండ జిల్లా దేవరకొండ మున్సిపాలిటీలో సీఎం పర్యటిస్తారు. ఫ్లోరై డ్ రహిత నల్గొండలో పట్టణ తాగునీటి సరఫరా, ఎస్ఎల్బీసీ టన్నెల్ పనుల పురోగతిని ప్రస్తావిస్తూ అక్కడి అర్బన్ మీటింగ్‌లో ప్రసంగించనున్నారు

# 'సర్' గడువు ఏడు రోజులు పొడిగించిన ఈసీ

మొదటి పేజీ తరువాయి
ఓటర్లు తమ పేర్లను ఎలక్టోరల్ రోల్స్‌లో తనిఖీ చేసుకొనేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకొంది. ప్రస్తుతం ఎస్ఐఆర్ రెండో దశలో ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరిలు ఉన్నాయి. కొత్తగా ప్రకటించిన మార్పుల ప్రకారం ఎన్యూమరేషన్ ప్రక్రియ గడవు డిసెంబర్ 4 నుంచి డిసెంబర్ 11వ తేదీకి మారింది. ఇక రేషనలైజేషన్, రీ ఆరేంజ్‌మెంట్ ఆఫ్ పోలింగ్‌స్టేషన్స్ గడువు డిసెంబర్ 11గా ఉంది. ఇక కంట్రోల్ టేబుల్ అప్‌డేషన్, డ్రాఫ్ట్ రోల్‌ను సిద్ధం చేసే ప్రక్రియ డిసెంబర్ 12–15 వరకు జరగనుంది. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ పబ్లికేషన్ డిసెంబర్ 16వ తేదీన జరగనుంది. ఇక క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రకటనకు డిసెంబర్ 16– 2026 జనవరి 15వ తేదీ వరకు సమయం ఇచ్చింది. ఇక నోటీస్ ఫేజ్‌ను డిసెంబర్ 16 నుంచి 2026 ఫిబ్రవరి 7గా నిర్ణయించింది.

# ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసుకొన్న భారతీయ ఎయిర్‌లైన్స్ సంస్థలు: డీజీసీఏ

మొదటి పేజీ తరువాయి
ఇవి ప్రధానంగా ఇండిగో, ఎయిర్ ఇండియా, ఇండియా ఎక్స్‌ప్రెస్ వద్ద ఉన్నాయి. వీటిల్లో 323 మాత్రమే ప్రస్తుతం విధుల్లో ఉండగా.. ఆరు మెయింటెనెన్స్‌లో ఉన్నాయి. మరో తొమ్మిది విమానాలకు ఎటువంటి అప్‌గ్రేడ్ అవసరంలేదని డీజీసీఏ అధికారులు తెలిపారు.
సూర్యుడి వేడి కారణంగా ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ వ్యవస్థను దెబ్బతింటున్నాయి. తత్ఫలితంగా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఇటీవల ఎయిర్‌బస్‌కు చెందిన జెట్ బ్లూ ఏ320 అనే విమానానికి ఇలాంటి పరిస్థితే ఎదురైంది. దీంతో ఈ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసుకోవాలని ఎయిర్‌బస్ కీలక హెచ్చరికలు జారీ చేసింది. సాఫ్ట్‌వేర్ దెబ్బతినడానికి తీవ్రమైన సోలార్ రేడియేషన్ కారణమని అధికారులు తాజాగా తేల్చారు. ఏ320 మోడల్ విమానాల్లో నియంత్రణకు సంబంధించిన కీలక డేటా దెబ్బతిందని, అందువల్ల సాఫ్ట్‌వేర్‌లో మార్పులు సూచిస్తున్నామని ఎయిర్‌బస్ పేర్కొంది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 6 వేల ఎయిర్‌బస్ విమానాలకు సాఫ్ట్‌వర్ అప్‌గ్రేడేషన్ అవసరమని పేర్కొంది.
ఈ పరిణామాల నేపథ్యంలో ఏ320 విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఈ క్రమంలో భారత్‌లోని అన్ని విమాన సంస్థలు ఆ మేరకు చర్యలు చేపట్టాలని పౌర విమానాల నియంత్రణ సంస్థ(డీజీసీఏ) ఆదేశాలు జారీచేసింది. ఎయిర్‌బస్ ప్రకటన నేపథ్యంలో తమ విమాన సర్వీసులకు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎయిర్‌ఇండియా, ఇండిగో, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ తెలిపాయి.

# మనుషులు ఎవరైనా ఇలా ప్రవర్తిస్తారా..? పాపం ఆ చిట్టి తల్లి..

హైదరాబాద్ షాపూర్‌నగర్‌లోని పూర్ణిమా స్కూల్‌లో చాలా దారుణ ఘటన ఒకటి వెలుగుచూసింది.



నర్సరీ చదువుతున్న చిన్నారిపై పైశాచికంగా దాడి చేసింది ఆ స్కూల్‌లో పనిచేస్తున్న ఆయా. నిజంగా ఆ వీడియో చూసిన తర్వాత మనసు చివుక్కుమంది. మనుషులు అనేవాళ్లు ఇలా ప్రవర్తిస్తారా అనిపించింది. చిన్నారిని కింద వేసి కాలుతో తొక్కింది ఆవిడ. నిజంగా శత్రుత్వం ఉన్నవాళ్లు కూడా పాపను ఇలా కొట్టరండి. ఆ పాప తల్లి కూడా అదే స్కూల్లో ఆయాగా పని చేస్తోంది. ఆమె పిల్లలను దించడానికి బస్సులో వెళ్లిన సమయంలో పాపపై ఈ ఆయా దాడికి పాల్పడింది. ఆయా దాడి చేస్తున్న దృశ్యాలను పక్కన బిల్డింగ్ నుంచి ఓ యువకుడు ఫోన్‌లో రికార్డు చేయడంతో ఈ ఘటన వెలుగుచూసింది. దాడి తర్వాత నుంచి పాప తీవ్ర జ్వరంతో అల్లాడిపోవడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పాపం.. ఒరిస్సా నుంచి బతకడానికి సిటీకి వచ్చారు ఆ పాప తల్లిదండ్రులు. విషయం స్కూల్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తే.. చిన్న ఇష్యూని ఎందుకు సాగదీస్తున్నావ్ అని ప్రశ్నించారట. దీంతో వారు పోలీసులను సంప్రదించారు. ఆయాతో పాటు అంత నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిన ఆ స్కూల్‌పై కూడా చర్యలు తీసుకోవాలని పోలీసువారిని కోరుతున్నాం.

# ఖాకీ డ్రెస్ వదిలేసి ఖద్దర్ వైపు.. ఊరి రుణం తీర్చుకునేందుకు ఎస్సై సంచలన నిర్ణయం..




సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ దగ్గర పడుతుంటే ప్రశాంతంగా విధులు ముగించాలని చూస్తారు. కానీ కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పులి వెంకటేశ్వర్లు మాత్రం ఆ కోవకు చెందిన వారు కాదు. ఇంకా ఐదు నెలల పదవీ కాలం మిగిలి ఉండగానే ఉన్నతాధికారులను ఆశ్చర్యపరుస్తూ ఆయన స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారు. కన్నతల్లిని పుట్టినరోజు మరవకూడదని భావించాడు. తన పుట్టిన ఊరు కోదాడ మండలం గుడిబండ గ్రామానికి సర్పంచ్‌గా పోటీ చేసి గెలిచి సేవ చేయడమే లక్ష్యంగా వెంకటేశ్వర్లు ఈ నిర్ణయం తీసుకున్నాడు. కానిస్టేబుల్‌గా కెరీర్ ప్రారంభించి అంచెలంచెలుగా ఎస్సై స్థాయికి ఎదిగాడు. తన ఉన్నతికి తోడ్పాటు అందించిన గ్రామానికి కృతజ్ఞతగా తిరిగి సేవ చేయాలనే భావించాడు వెంకటేశ్వర్లు.
ఇదే సమయంలో రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు వచ్చాయి. గ్రామానికి సేవ చేసేందుకు సర్పంచ్‌గా బరిలోకి దిగాలని వెంకటేశ్వర్లు నిర్ణయించాడు. ప్రజలకు చేరువగా ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేసేందుకు సర్పంచ్ బరిలోకి దిగుతున్నాడు. ఖాకీ డ్రెస్ వదిలి తెల్లచొక్కాతో ప్రజాసేవకు సిద్ధమైన ఎస్సై పులి వెంకటేశ్వర్లు నిర్ణయం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఉన్నతమైన పోలీసు అధికారి పదవిని దానికి ఉన్న గౌరవాన్ని వదులుకొని గ్రామ స్థాయి రాజకీయాల్లోకి రావడం వెనుక పులి వెంకటేశ్వర్లు అంకితభావం, బలమైన లక్ష్యం కనిపిస్తున్నాయి. కేవలం సర్పంచ్ అనే హోదా కోసం కాకుండా తనను కానిస్టేబుల్ నుండి ఎస్సైగా తీర్చిదిద్దిన గ్రామానికి రుణం తీర్చుకునే ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తుంది.ఉన్నత స్థానాల్లో ఉన్నవారు తమ మూలాలను మర్చిపోకుండా గ్రామ స్థాయి సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావడం సమాజంలో సానుకూల మార్పుకు నాంది పలికినట్లయ్యింది.
వెంకటేశ్వర్లు తీసుకున్న ఈ నిర్ణయం గ్రామ రాజకీయాల్లో నూతన ఒరవడికి దారి తీయవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. స్వచ్ఛంద పదవీ విరమణ ప్రకటించిన ఎస్సై పులి వెంకటేశ్వర్లు తాను తీసుకున్న నిర్ణయం వెనుక గల భావోద్వేగాన్ని బలంగా వ్యక్తం చేశారు. నేను తీసుకున్న వీఆర్ఎస్ కేవలం సెలవు కాదని గ్రామ సేవకు వేసిన మొదటి అడుగని మిగిలిన ఐదు నెలల పదవీ కాలాన్ని వదులుకోవడానికి నాకు ఏ మాత్రం బాధ లేదని వెంకటేశ్వర్లు చెబుతున్నారు. సర్పంచ్‌గా గెలిచి నా సొంతూరును రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే సంకల్పంగా ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఎస్సై స్థాయి అధికారి తమ సేవ కోసం వస్తున్నందుకు గుడిబండ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆయన అనుభవం గ్రామానికి ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఇంత అమాయకంగా కనిపిస్తున్న వీళ్లు మాములోళ్లు కాదు..



హైదరాబాద్ నగరంలో మరో భారీ సైబర్ మోసం వెలుగు చూసింది. డిజిటల్ అరెస్ట్ పేరుతో వృద్ధుడిని బెదిరించి.. దాదాపు రూ.1.92 కోట్లను కాజేశారు. ఈ ఘటన పెరిగిపోతున్న సైబర్ నేరాల తీవ్రతను మరోసారి బయటపెట్టింది. హైదరాబాద్‌కు చెందిన 71 ఏళ్ల వృద్ధుడికి కొందరు మోసగాళ్లు ఫోన్ చేసి.. తాము సీబీఐ అధికారులు అని నమ్మబలికారు. ఆయన ఆధార్‌ను దుర్వినియోగం చేసి ముంబైలోని కెనరా బ్యాంకులో అకౌంట్ ఓపెన్ అయినట్టు అబద్ధం చెప్పారు. ఆ అకౌంట్ ద్వారా భారీ మనీ లాండరింగ్ జరిగిందని.. ఆయనపై కేసు నమోదైందని భయపెట్టారు. మరింత నమ్మించేందుకు ఆయన పేరు ఉన్న కెనరా బ్యాంక్ ఏటీఎం కార్డుతో పాటు, ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పేరుతో నకిలీ ఎఫ్ఐఆర్ పంపించారు. దీంతో వృద్ధుడు భయపడ్డాడు. కేసు మూసివేయాలంటే డబ్బు జమ చేయాలని చెప్పి నమ్మించి.. నవంబర్ 7 నుంచి 14 వరకు వివిధ అకౌంట్ల ద్వారా రూ.1,92,50,070 కాజేశారు. కాలక్రమంలో ఇది మోసం అని గ్రహించిన వృద్ధుడు వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదు మేరకు ఐటీ చట్టం సెక్షన్ 66C, 66D, ఇంకా బీఎన్ఎస్ సంబంధించిన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.
దర్యాప్తులో హైదరాబాద్‌కు చెందిన పండు వినీత్ రాజ్, జీ. తిరుపతయ్య, గౌని విశ్వనాథంలను అరెస్ట్ చేశారు. వీరికి తెలంగాణలో రెండు కేసులు సహా దేశవ్యాప్తంగా ఐదు కేసుల్లో ప్రమేయం ఉన్నట్టు బయటపడింది. ప్రధాన నిందితుడు అలెక్స్ పరారీలో ఉన్నాడు. వినీత్ రాజ్ అకౌంట్ సప్లయర్‌గా, తిరుపతయ్య–విష్వనాథం జాయింట్ అకౌంట్ హోల్డర్స్‌గా వ్యవహరించినట్టు తెలుస్తోంది.
భారతదేశంలో 'డిజిటల్ అరెస్ట్' అనే పద్ధతి అసలు లేదు అని పోలీసులు, అధికారులు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.. ఇంకా జనం మోసపోతూనే ఉన్నారు. ఏ అరెస్ట్ అయినా అధికారులు వ్యక్తిగతంగా వచ్చి, అధికారిక వారంట్‌తోనే చేస్తారు. ఫోన్/వీడియోకాల్ ద్వారా ఎవరూ జరిమానాలు, డిపాజిట్లు అడిగే అవకాశం లేదు. CBI, ED, పోలీస్, కస్టమ్స్ ఇలా ఏ సంస్థా UPI, క్రిప్టో, గిఫ్ట్ కార్డులు ద్వారా డబ్బులు అడగదు. OTP, పాస్‌వర్డ్, బ్యాంక్ వివరాలు, ఆధార్, పాన్ వివరాలు ఎవరికీ ఇవ్వొద్దుసీనియర్ సిటిజన్లు ప్రత్యేకంగా జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# బేకర్స్ ఫన్‌లో సందడిగా కేక్ మిక్సింగ్

త్వరలో రాబోతున్న ప్రీ క్రిస్మస్, క్రిస్మస్, కొత్త సంవత్సరాలకు ఇప్పటినుంచే రంగం సిద్ధమవుతోంది. నగరంలోని తెల్లాపూర్‌లో గల బేకర్స్ ఫన్‌లో కేక్ మిక్సింగ్ సందడి మొదలైంది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి దాదాపు 30 మంది వరకు పిల్లలు, పెద్దలు అందరూ ఈ కార్యక్రమానికి వచ్చి ఎంతో ఉత్సాహంగా కేక్ మిక్సింగ్‌లో పాల్గొన్నారు. ఒకప్పుడు పాశ్చాత్య దేశాలకే పరిమితమైన ఈ కేక్ మిక్సింగ్ ఈవెంట్.. ఇటీవలి కాలంలో మన నగరంలోనూ పెద్దపెద్ద హొటళ్లలో నిర్వహిస్తున్నారు. తెల్లాపూర్‌లోని బేకర్స్ ఫన్ యాజమాన్యం ఈసారి వినూత్నంగా కస్టమర్లతోనే ఈ కేక్ మిక్సింగ్ చేయించారు. జీడిపప్పులు, బాదం పప్పులు, కిస్మిస్‌లు, డ్రైడ్ కివీ.. ఇంకా అనేక రకాల డ్రైఫ్రూట్స్ అన్నింటినీ తీసుకుని, వాటిని బేకర్స్ ఫన్ వారి ప్రత్యేకమైన సిరప్‌తో బాగా కలిపారు. దానికితోడు పలు రకాల రంగులతో ఉండే చెర్రీస్ తీసుకుని.. వాటితో బేకర్స్ ఫన్ లోగోను కూడా రూపొందించారు. ఈ సిరప్‌లో వీటన్నింటినీ దాదాపు నెల రోజుల పాటు నానబెడతారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం డిసెంబర్ 1 2025

# ప్రేమ విఫలమై ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
సూరారం పీఎస్ పరిధిలో ఇంజినీరింగ్ విద్యార్థి అభిలాష్ ప్రేమించిన యువతికి వివాహం కావడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గుంటూరు జిల్లాకు చెందిన అభిలాష్, ఆరు నెలల క్రితం ప్రేమించిన అమ్మాయికి వివాహం జరగడంతో ఈ ఘోరానికి పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కేసీఆర్ నిరాహార దీక్ష దినోత్సవం

## - ఘనంగా నిర్వహించిన బి.ఆర్.ఎస్



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష దినోత్సవాన్ని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్‌ను తెలంగాణ సాధించిన మహా యోధుడిగా కొనియాడారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో తెలంగాణ ఉద్యమానికి ఊపు వచ్చిందని, కాళేశ్వరం ప్రాజెక్టుతో బీడు భూములను సస్యశ్యామలం చేసిన కేసీఆర్ అపర భగీరథుడని ప్రశంసించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని తెలిపారు.

# కిడ్నీ రోగికి సీఎంఆర్ఎఫ్ సాయం



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ చొరవతో, కిడ్నీ సమస్యతో బాధపడుతున్న బోడుప్పల్ అశోక్ నగర్‌కు చెందిన మొహమ్మద్ షఫీ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ. 2,40,000 ఆర్థిక సహాయం మంజూరైంది. ఇటీవల కిడ్నీ మార్పిడి చేయించుకున్న షఫీ కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించిన వజ్రేష్ యాదవ్, అవసరమైన పత్రాల సమీకరణ, ఫైల్ ప్రాసెసింగ్ పూర్తి చేసి ఈ సహాయం అందేలా చేశారు. సోమవారం మంజూరైన చెక్కును షఫీ తండ్రి మొహమ్మద్ మొయినుద్దీన్‌కు వజ్రేష్ యాదవ్ అందజేశారు. కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి సహాయం చేయడం తమ బాధ్యత అని వజ్రేష్ యాదవ్ తెలిపారు. ఈ సహాయం తమకు ధైర్యాన్ని ఇచ్చిందని షఫీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మెట్ పల్లిలో మున్సిపల్ అవినీతిపై బీజేపీ ఆరోపణలు

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**




జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో మున్సిపల్ అధికారుల అవినీతిపై బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ విభాగాల్లో అక్రమాలు జరుగుతున్నాయని, అక్రమ నిర్మాణాలను అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. పెద్ద అధికారులు చెప్పినట్లుగా కిందిస్థాయి అధికారులు సెటిల్మెంట్లు చేసుకుంటున్నారని, రెవెన్యూ విభాగంలో హౌసింగ్ కొలతలు, ఇంటి నంబర్ మార్పుల్లోనూ అక్రమాలు జరుగుతున్నాయని బొడ్ల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

## - రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాలను రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్ ఆదివారం పరిశీలించారు. బోయినపల్లి మండలంలోని కొదురుపాక, బోయినపల్లి, కోరెం, స్తంభంపల్లి లోని ఆర్ఓ కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిద్ధంగా ఉంచిన నామినేషన్ పత్రాలు, హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

# పార్టీ నేతలతో పొన్నం, ఆది సరదా ముచ్చట్లు






**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
పార్టీ నేతలతో బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సరదాగా ముచ్చటించే సన్నివేశం చోటుచేసుకుంది... ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డిసిసి అధ్యక్షుని ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళుతున్న క్రమంలో వేములవాడ నంది కమన్ వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,స్థానిక నాయకులతో కలిసి చాయ్ తాగుతూ స్థానిక సంస్థల ఎన్నికలపై, పార్టీ కార్యక్రమాలపై సరదాగా ముచ్చటించారు. అనంతరం హెూటల్ నిర్వాహకులతో మాట్లాడి వారి పిల్లలను శాలువాతో మంత్రి పొన్నం సన్మానించారు.

# సర్పంచ్ ఎన్నికల బరిలో కంప్యూటర్ ఆపరేటర్

## - గుగ్లవత్ రాజా శేఖర్ నామినేషన్

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**



మల్లాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న గుగ్లవత్ రాజా శేఖర్, తన ఉద్యోగాన్ని వదులుకొని వేంపల్లి గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ వేశారు. గ్రామంలో ఎస్టీ రిజర్వేషన్ రావడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదల, పరిశుభ్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందేలా కృషి చేస్తానని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఆయన తెలిపారు. ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆయన కోరారు.

# ఓపెన్ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2025: రణవీర్ మరియు శ్రేయాస్ తైక్వాండో అకాడమీ విద్యార్థుల స్వర్ణకాంతులు

కరపత్రం ప్రతినిధి దిన పత్రిక మల్కాజిగిరి మండల






తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లోని నిమల కన్వెన్షన్ హాల్ వేదికగా మాస్టర్ దేవేందర్ అధ్వర్యంలో జరిగిన ఓపెన్ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2025 విజయవంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మార్షల్ ఆర్ట్స్ అథ్లెట్లు తమ ప్రతిభను ప్రదర్శించారు.

ఈ ఛాంపియన్‌షిప్‌కు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు. ఆయన విజేతలకు పతకాలను, ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఆత్మరక్షణ వంటి కీలక అంశాలను మార్షల్ ఆర్ట్స్ అందిస్తుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ టోర్నమెంట్‌లో కౌకూర్ కు చెందిన రణ్‌వీర్ అండ్ శ్రేయస్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. అకాడమీ మాస్టర్ రమేష్ పర్యవేక్షణలో మొత్తం 28 మంది విద్యార్థులు పూమ్సే , క్యోరుగి మరియు వెపన్స్ విభాగాలలో పోటీపడ్డారు.

ఈ పోటీల్లో అకాడమీ విద్యార్థులు మొత్తం 14 బంగారు పతకాలు, 8 వెండి పతకాలు, మరియు 6 కాంస్య పతకాలు సాధించి, తమ ప్రతిభను చాటారు. జాతీయ స్థాయి టోర్నీలో విద్యార్థులు సాధించిన ఈ ఘన విజయాన్ని ముఖ్య అతిథి మైనంపల్లి హనుమంతరావుతో పాటు, హాజరైన తల్లిదండ్రులు సైతం అభినందించారు. మాస్టర్ రమేష్ కృషిని, అంకితభావాన్ని వారు ప్రత్యేకంగా కొనియాడారు.

ఈ సందర్భంగా మాస్టర్ రమేష్ మాట్లాడుతూ, “మా విద్యార్థులు జాతీయ స్థాయిలో ఈ విజయాన్ని సాధించడం పట్ల నేను ఎంతో గర్వపడుతున్నాను. మార్షల్ ఆర్ట్స్‌ను కేవలం ఒక క్రీడగా కాకుండా, జీవితంలో క్రమశిక్షణ, దృఢ సంకల్పాన్ని పెంపొందించే సాధనంగా భావించాలి. నిరంతర సాధన, పట్టుదల ఉంటే ఎంతటి విజయాన్నైనా సాధించవచ్చని మా విద్యార్థులు నిరూపించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ, మద్దతుగా నిలిచిన తల్లిదండ్రులకు, ముఖ్య అతిథులకు నా ధన్యవాదాలు” అని తెలిపారు.

# సెలవు దినం కావడంతో పెరిగిన భక్తుల రద్దీ

## - కోడె మొక్కులు చెల్లించి స్వామివారిని దర్శించుకున్న భక్తులు
## - ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆలయ ఈవో ఎల్. రమాదేవి





**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ?ఉచిత దర్శనం, కోడె క్యూలైన్లు, స్పెషల్ దర్శనం క్యూలైన్లలో భక్తులకు ఎండ తగలకుండా టెంట్లను ఏర్పాటు చేశారు. భక్తులు ఆలయంలో స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కలు చెల్లించి దర్శించుకున్నారు. ఈవో వెంట ఆలయ ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈవోలు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, ఎస్పీఎఫ్ సిబ్బంది, ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

# తాడుమన్నూర్ సర్పంచ్ అభ్యర్థిగా పట్లోళ్ల వీరారెడ్డి నామినేషన్ దాఖలు





**కరపత్రం ప్రతినిధి అందోలు**
పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లాలో రెండో విడత నామినేషన్ల ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభమైంది. క్లస్టర్ వారీగా విడుదలైన నోటిఫికేషన్, ఓటర్ జాబితా అనంతరం మూడు రోజులపాటు నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది.అందోల్ మండలంలోని తాడు మన్నూర్ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా పట్లోళ్ల వీరారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ అభ్యర్థి తో పాటు గ్రామంలోని వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత పట్లోళ్ల ఆనంద్ రెడ్డి, పట్లోళ్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మెలిగిర్పేట్ సంగారెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షుడు బోయిని నర్సింలు, మాజీ సర్పంచ్ షేక్ షకీల్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మగొల్ల మొగులయ్య, ఉపాధ్యక్షుడు కంటి కిష్టయ్య, ఆత్మ కమిటీ సభ్యుడు ఎం. సత్యనారాయణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, యువసేన సభ్యులు శివకుమార్, మల్లేశం సహా పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై...

**– నేడు సమాచార భవన్ శాఖ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయండి**
**– టిడబ్ల్యూజెఎఫ్ రంగారెడ్డి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ**

**కరపత్రం ప్రతినిధి–రంగారెడ్డి:**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న జర్నలిస్టులకు సంబంధించిన ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని కనీసం కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితి లేదని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య ఇప్పటివరకు ఊసే లేదని ఆరోగ్య భీమా పథకం ఆటకెక్కిందని చిన్న మధ్య తరహా



పత్రికలు సంక్షోభంలో పడ్డాయని ఈ సమస్యల సాధన కోసం రేపు టిడబ్ల్యూజేఎఫ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, నూతనంగా ఏర్పడిన రాష్ట్ర కన్వీనింగ్ కమిటి రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య కోకన్వీనర్లు పులిపలుపుల ఆనందం, బండి విజయకుమార్, తన్నీరు శ్రీనివాస్, వల్లలా జగన్, బాపూరావు, ఆర్.వెంకటేశ్వర్లు ఏం.యాదగిరి జి. వెంకటేశ్వర్లు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివచ్చి చలో సమాచార భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా (టిడబ్ల్యుజెఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ తెలిపారు ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఎంబడీ మల్లేష్, ఆలుగొండ శీనయ్య, మల్లేష్ చంద్రశేఖర్, రాము, మధు, రాజశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కరపత్రాల పంపిణీ

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 30**
రేకుర్తి 18వ డివిజన్ ధర్మపురి కాలనీ ,శాతవాహన కాలనీలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంటింటికి జన జాగరణ లో భాగంగా కాలనీలో ఇంటింటికి వెళ్లుచు హిందువుల ఐక్యతను చాటచు భారత్ మాత ఫోటో ఉన్న స్టిక్కర్ని అతికించి కరపత్రాలను పంపిణీ చేశారు.



ఇట్టి కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సేవకులు జాడి బాల్ రెడ్డి, అన్నాజీ వినీత్, గోదరి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించి మందులు పంపిణీ చేసిన సుడా చైర్మన్.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 30**
ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య పరీక్షల ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండే అవకాశం ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఖాన్ పుర లోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో సితార హాస్పిటల్ సౌజన్యంతో మహమ్మద్ జాఫర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్య శిబిరాల ద్వారా ఆరోగ్య సమస్యలు ఉంటే





బయటపడే అవకాశం ఉంటుందని మొదటి దశలోనే రోగ నిర్ధారణ జరుగుతే మందుల ద్వారా ఆరోగ్య సమస్యను పరిష్కారం చేసుకునే అవకాశం ఉంటుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ ఉచిత మెగా శిబిరంలో 350 మందికి పైగా హాజరై వివిధ రకాల పరీక్షలు చేయించుకొని డాక్టర్ల సూచన మేరకు మందులు తీసుకొని వెళ్లారు.ఈ వైద్య శిబిరం సితార హాస్పిటల్ ఎండి డాక్టర్ జాదవ్ రాజ్ కుమార్, డాక్టర్ వెంకట్ భరద్వాజ్ పర్యవేక్షణలో జరిగింది.ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్,ముఫ్తీ మహమ్మద్ అలీమొద్దిన్,ఎంఎ కరీం ఖాద్రి,మహమ్మద్ రఫీక్, సయ్యద్ మాజిద్ ఫజల్,ఎంఎ ముజీబ్,జీడి రమేష్,షెహన్నా,శబానా మహమ్మద్, మసూమ్ ఖాన్,బషీర్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ని సన్మానించిన జిల్లా కురుమ సంఘం నాయకులు



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 30**
కరీంనగర్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనముగా నియామకమైన వైద్యుల అంజన్ కుమార్ ని వారి నివాసములో కరీంనగర్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కడారి అయిలన్న, కురుమ ఆధ్వర్యములో సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి శు భాకాంక్షలు తెలుపడం జరిగినది. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుచూ కురుమలకు అన్ని విషయాల్లో చేదోడు వాదోడుగా ఉంటానని హామి ఇచ్చినారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న కురుమతో పాటు జిల్లా సహాయ కార్యదర్శి మేకల నర్సయ్య కురుమ, కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మేకల పెద్ద నర్సయ్య కురుమ, ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ కర్రె శ్రీనివాస్ కురుమ, ట్రస్ట్ కోశాధికారి ఇరుమల్ల మల్లేశం కురుమ, నగర కురుమ సంఘం అధ్యక్షులు కర్రె శ్రీనివాస్ కురుమ, బీర్ల రాజు కురుమ, కర్రె గంగయ్య కురుమ తదితరులు పాల్గొన్నారు.

# మానేపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి

## – అందుగులపల్లి శ్రీనివాస్

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 30**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామానికి చెందిన అందుగులపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నియమించడం జరిగిందని ఆయన జాతీయ భూమి ప్రతినిధి పొన్నం ఆంజనేయులు గౌడ్ తో చరవాణి ద్వారా తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గతంలో ఏడు సంవత్సరాలు సొసైటీ డైరెక్టర్గా పని చేశానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి గూడెం పోతిరెడ్డి సహాయ సహకారాలతో తాను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మానేపల్లి గ్రామ ప్రజలు తనకు ఓటువేసిగెలిపించాలనితెలిపారు గతంలో తన తండ్రి అందుగులపల్లి మాణిక్యం ఉప సర్పంచ్ గా పదవి బాధ్యతలను చేపట్టి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను అప్పటి అధికార పాలన



ఉన్న నాయకులతో మమేకంగా ఉండి గ్రామ అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని వారి అడుగుజాడల్లోనే తాను కూడా మానేపల్లి గ్రామ అభివృద్ధి కోసం తాను కూడా కృషి చేయాలని ఉద్దేశంతోనే రాజకీయాలకు వచ్చి సుమారుగా 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తర్వాత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పరిపాలనలో కాంగ్రెస్ పార్టీ నాయకులం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నామని తాను సర్పంచ్ అభ్యర్థిగా హనుమన్న గారి నరేందర్ రెడ్డి హనుమన్న గూడెం పోతిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకుల సలహా మేరకే తాను కాంగ్రెస్ పార్టీ నుండి నిలబడడం జరుగుతుందనిమానేపల్లి గ్రామ అభివృద్ధి కోసం తాను ముందస్తులోనే ఉంటానని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు మానేపల్లి గ్రామ పంచాయతీకి బీసీ జనరల్ రిజర్వేషన్ రావడంతో నే స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో నిలబడాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆశీర్వాదాలతో మానేపల్లి ఓటరుల దీవెనలతో తాను సర్పంచ్ అభ్యర్థిగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు మానేపల్లి గ్రామ అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల మేరకు పార్టీ తరఫునుండి సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని మానేపల్లి ఓటర్లు గ్రామ అభివృద్ధి కావాలి అంటే కాంగ్రెస్ పార్టీ నుండి తాను నిలబడిన నాకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామ లో ఉన్న సమస్యలన్నీ తీర్చడమే కాకుండా గ్రామ అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన తెలియజేశారు తన వెంట కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రతి ఒక్క నాయకులను కార్యకర్తలను వెంబడి ఉంచుకొని మానేపల్లి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసే దిశలోనే ఉంటానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తనకు ఇవ్వడం ఎంతో సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని నాపై నమ్మకంతో నాకు మానేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలియజేశారు

# హామీలు అమలులో కాంగ్రెస్ వైఫల్యం. నరహరి లక్ష్మారెడ్డి



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 30**
గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, వంద రోజులలో అమలు చేస్తామని 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలయినప్పటికీఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహిళలను, దివ్యాంగులను, వృద్ధులను, పెళ్లి చేసుకున్న ఆడబిడ్డ లను, గ్యాస్ సిలిండర్ పై 500 సబ్సిడీ,, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా, ఆటో డ్రైవర్లకు, రైతు కూలీలకు సంవత్సరానికి 12000వేలు, కౌలుదార్లకు రైతు భరోసా, అమరవీరుల కుటుంబాలకు నెలకు 25000 రూపాయలు, చదువుకుంటున్న అమ్మాయిలకు స్కూటీలు, ల్యాబ్ టాప్ లు, ఇస్తామని అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఆదివారం 17వ డివిజన్ విద్యానగర్లో బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో భూత్ అధ్యక్షులు బండ రాకేష్, చంద్రగిరి వేణు, శీతల రమేష్ చంద్ర, మొగలి లక్ష్మణ్, ఇంటింటా కరపత్రాలు అందజేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించాలి

**– గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కువ స్థానాలు గెలవాలి**
**– డిసిసి అధ్యక్షుని ప్రమాణ స్వీకారంలో మంత్రి పొన్నం వ్యాఖ్యలు**
**– డిసిసి అధ్యక్షునిగా సంగీతం శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ**

**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల వేములవాడ మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని విజయ దుందుభి మోగించాలని బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ప్రమాణస్వీకారం కార్యక్రమంలో మంత్రి



పొన్న ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డిసిసి అధ్యక్షునిగా సంగీతం శ్రీనివాస్ చే మంత్రి పొన్నం ప్రమాణ స్వీకారం చేయించి, బాధ్యతలను అప్పగించి, సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధైర్యంగా పోటీ చేసి, విజయం సాధించాలని ఆకాంక్షించారు. ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా అందరినీ కలుపుకొని పోతూ సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని, జిల్లా మంత్రులుగా నేను ,శ్రీధర్ బాబు ,అడ్లూరి ,విప్ ఆది శ్రీనివాస్ , ఇతర ఎమ్మెల్యేలు అందుబాటులో ఉన్నామని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సీనియర్ నేత విహెచ్, మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప ,ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో ఘనంగా వివేక్ జన్మదిన వేడుకలు



**కరపత్రం ప్రతినిధి జ్యోతి నగర్(రామగుండం), నవంబర్ 30:**
కార్మిక మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు ఎన్టిపిసి మేడిపల్లి చౌరస్తాలోని సాయి సేవా సమితిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఎన్టీయూసీ జాతీయ సీనియర్ సెక్రటరీ బాబర్ సలీంపాషా కేక్ కోసి, మిఠాయిలు పంచారు. నిరంతరం కార్మికుల శ్రేయస్సుకు పాటుపడుతున్న డాక్టర్ వివేక్ వెంకటస్వామిని భగవంతుడు ఆయురారోగ్యాలతో దీవించాలని కోరారు. అనంతరం సాయి సేవా సమితిలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు భూమల్ల చందర్, నాయకులు జావిద్, జమీల్, శ్రావణ్, శంకర్, రాచకొండ కోటేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 68వ సారి రక్తదానం రాధాకృష్ణారెడ్డి.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 30**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా సెక్రెటరీ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి అపోలో రీచ్ హాస్పిటల్ లో హెడ్ ఇంజురీ తో అడ్మిట్ అయిన మిత్రునికి బ్లడ్ సెంటర్లో బ్లడ్ డొనేషన్ చేయడం జరిగిందనీ తెలిపారు. దీనితో 68 వసారి రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి .కేశవ రెడ్డి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ రాధాకృష్ణారెడ్డి ముందుంటారని తెలిపారు.బ్లడ్ డొనేషన్ చేసినందుకు ఇప్పటివరకు




గవర్నర్లతో బ్లడ్ డోనార్ అవార్డు తీసుకోవడం జరిగిందనీ ,తర్వాత రోజులలో కూడా ఆపద సమయంలో ఎప్పుడు అవసరం ఉన్న బ్లడ్ ఇవ్వడానికి ముందుంటామని తెలిపారు. రక్తదానం ఇవ్వడానికి యువత ముందుకు రావాలని, బ్లడ్ బ్యాంకులలో రక్తం ఇవ్వడం ,ప్రాణాలను కాపాడడం ఇలాంటి విషయాలకు యువత ముందు ఉండాలని తెలిపారు.